MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
GHMC
hmda Growing Global
TS-bPASS
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
క్రైమ్ THE మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
గురువారం 04 -9-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# గడ్డిమందు వికటించి పంట నాశనం

- ✦ కాలపరిమితి చెందిన గ్లైకోస్ విక్రయించడంతో పూర్తిగా నాశనమైన పంట
- ✦ నెల రోజుల వ్యవధిలో రెండోమారు ఘటన
- ✦ వ్యవసాయ శాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలంటూ రైతుల ఆవేదన




2లో

క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి

భూమిలో జీవానికి, భూమిపై మానవాళికి పెనుముప్పుగా మారింది గడ్డి మందు. ఈ గడ్డి మందును పూర్తిగా నిషేధించని వ్యవస్థలు, దీని వాడకంపై పరిమితిని విధించాయి. కానీ, కొన్నిచోట్ల నిషేధం ఉన్నా, పరిమితులు ఉన్నా యథేచ్ఛగా గడ్డిమందు క్రయ విక్రయాలు, వాడకాలు జరుగుతున్నాయి.



## ఖమ్మం జిల్లాలో అభివృద్ధి పనులకు స్థలసేకరణ వేగవంతం చేయండి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- కాజీపేట విజయవాడ మూడవ లైన్ కు జిల్లాలో స్థల సేకరణ పూర్తి చేయాలి
- కేంద్ర క్యాబినెట్ సెక్రటరీ వివిధ అభివృద్ధి కార్యక్రమాల పురోగతి పై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్

10లో



## ఖైరతాబాద్‌లో భారీగా ట్రాఫిక్‌జామ్..

- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

హైదరాబాద్ : రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలోని ఖైరతాబాద్‌లో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. సోమాజిగూడ, రాజ్‌భవన్ రోడ్డు, లక్డీకాపూల్, నెక్లెస్ రోడ్డు, ట్యాంక్ బండ్, సచివాలయం మార్గాల్లో కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. ట్రాఫిక్‌ను క్లియర్ చేసేందుకు పోలీసులు యత్నిస్తున్నారు.

# గణేష్ నిమజ్జన శోభయాత్ర ప్రశాంత వాతావరణములో నిర్వహించుకోవాలి

- ✦ జిల్లా యస్పి శరత్ చంద్ర పవార్ ఐపిఎస్.
- ✦ నిఘా నీడలో శోభాయాత్ర నిరంతర పర్యవేక్షణ
- ✦ 950 మంది సిబ్బందితో శోభాయాత్రకు పటిష్ఠ బందోబస్తు
- ✦ జిల్లా వ్యాప్తంగా 5984 విగ్రహాల ఏర్పాటు
- ✦ శోభ యాత్ర సందర్భంగా పట్టణ కేంద్రంలో ట్రాఫిక్ డైవర్షన్
- ✦ నిమర్జన ప్రాంతాల్లో గజ ఈతగాళ్ల ఏర్పాట్లు
- ✦ దేవరకొండ సబ్ డివిజన్ పరిధిలో, నిమర్జన ప్రాంతాలను పరిశీలించిన ఎస్పీ
- ✦ దేవరకొండ పోలీస్ స్టేషన్ సందర్శించి తనిఖీ.

2లో



# గణేష్ నిమజ్జన శోభయాత్ర ప్రశాంత వాతావరణములో నిర్వహించుకోవాలి

**నల్లగొండ నిఘా ప్రతినిధి(క్రైమ్ మిర్రర్)::** జిల్లా వ్యాప్తంగా ఈ నెల 5న శుక్రవారం నిర్వహించే, గణేష్ నిమజ్జన శోభాయాత్ర ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు, అన్ని శాఖల సమన్వయంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, జిల్లా పోలీస్ యంత్రాంగం, అన్ని రకాల ముందస్తు భద్రతా ఏర్పాటు చర్యలు తీసుకుందని జిల్లా యస్పి శరత్ చంద్ర పవార్ అన్నారు.. దేవరకొండ సబ్ డివిజన్ పరిధిలో అజ్మాపూర్, దేవరకొండ లోని కొన్ని నిమజ్జన ప్రాంతాలను, దేవరకొండ ఏఎస్పి మౌనిక ఐపీఎస్, ఆర్డీఓ, ఇతర శాఖల అధికారులతో కలిసి పరిశీలించి, భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. అనంతరం దేవరకొండ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసి, పోలీస్ స్టేషన్ లో సిబ్బంది పని తీరు, పోలీసు స్టేషన్ పరిధిలోని భౌగోళిక పరిసరాలు, స్థితిగతుల వివరాలు గురించి, సిబిని అడిగి తెలుసుకొని రిసెప్షన్ మేనేజ్మెంట్, ఉమెన్ హెల్ప్ డెస్క్, స్టేషన్ రైటర్, లాక్అప్, యస్హెచ్ఓ రూమ్, తదితర ప్రదేశాలను పరిశీలించారు. అనంతరం స్టేషన్ పరిధిలో నమోదవుతున్న, ఇంతకు ముందు నమోదైన కేసుల వివరాలు, స్టేషన్ క్రైమ్ రికార్డ్, జనరల్ రికార్డ్స్ లు తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేసుల దర్యాప్తు విషయంలో అధికారులు అలసత్వం వహించవద్దని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చే బాధిత ఫిర్యాదులలో, ఎటువంటి జాప్యం చేయకుండా వారి పట్ల తక్షణమే స్పందించి, విచారణ చేపట్టి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. ఈ సందర్భంగా గణేష్ శోభాయాత్రకు, పోలీస్ యంత్రాంగం శాంతియుతంగా నిర్వహించుటకు తీసుకున్న చర్యలను ఉద్దేశించి జిల్లా ఎస్పీ మాట్లాడారు. గణేష్ శోభాయాత్ర జిల్లాలోని అన్ని ప్రధాన రహదారులతో పాటు, వివిధ కాలనీల్లో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ సీసీటివి కెమెరాలతో పాటు, ప్రత్యేకంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి, జిల్లా పోలీసు కార్యాలయానికి అనుసంధానం చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, జిల్లా కేంద్రంలోని కమాండ్ కంట్రోల్ నుంచి అధికారులు నిరంతరం పర్యవేక్షించనున్నారన్నారు. ఇప్పటికే జిల్లాలోని అన్ని గణేష్ విగ్రహాలు, మండపాలకు జియో ట్యాగింగ్ చేసి తమకు కేటాయించిన నంబర్లతో, శోభాయాత్ర ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకోనున్నారు. నల్లగొండ పట్టణ కేంద్రంలోని 9 అడుగుల లోపు విగ్రహాలు, నల్లగొండ పట్టణంలోని వల్లభరావు చెరువు వద్ద నిమజ్జనం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 9 అడుగుల పైబడిన విగ్రహాలు 14వ మైలురాయి వద్ద నిమజ్జనం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నిమర్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, నిఘా పెట్టామని తెలిపారు.

**నిమర్జన భద్రత కోసం 950 మంది సిబ్బంది**

గణపతి నిమర్జన శోభాయాత్ర సందర్భంగా, జిల్లా పోలీసు శాఖ



భారీ భద్రతను ఏర్పాటు చేసిందని, జిల్లాలో ఎస్పీ పర్యవేక్షణలో, ఒక ఏఎస్పీ , ఆడిషనల్ ఎస్పీ, ఐదుగురు డీఎస్పీలు, 23 మంది సీఐలు, 60 మంది ఎస్సైలు, 850 మందికి పైగా ఏఎస్ఐలు, కానిస్టేబుళ్లు, మహిళ కానిస్టేబుల్స్, హెూంగార్డులు, బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్, ఏర్ సిబ్బంది, స్పెషల్ పార్టీలతో కలిపి, మొత్తం 950 బందోబస్తు విధులు నిర్వహించనున్నారన్నారు.

**సిసిటివి కెమెరాల పర్యవేక్షణలో శోభయాత్ర**

జిల్లాలోని పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రధాన రహదారులు, నల్గొండ పట్టణంతో పాటు, మిర్యాలగూడ, దేవరకొండ వంటి ప్రధాన పట్టణాలలో గణేష్ నిమర్జన శోభయాత్రను, 24/7 జిల్లా పోలీసు కార్యాలయం కమాండ్ కంట్రోల్ పర్యవేక్షిస్తుందన్నారు. జిల్లా వ్యాప్తంగా పోలీస్ శాఖ తరపున నేను సైతం, కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా మా ప్రాజెక్టు కింద ఏర్పాటు చేసిన, సుమారు 1500 సీసీటీవీ కెమెరాలను ఆయా పోలీస్ స్టేషన్లకు అనుసంధానం చేశామన్నారు.

**నిమర్జన ప్రాంతాల్లో ఏర్పాట్లు పూర్తి**

జిల్లాలోని ప్రధాన నిమర్జన ప్రాంతాలైన నల్గొండ పట్టణంలోని వల్లభరావు చెరువు, మూసి రివర్, 14వ మైలు రాయి, మిర్యాలగూడ వాడపల్లి, నాగార్జునసాగర్, దయ్యాలగండి, అడవిదేవులపల్లి, దేవరకొండ, కొండభీమనపల్లి, డిండి వద్ద పోలీసు శాఖ భారీ బందోబస్తు ఏర్పాటు చేసి, పోలీసు పికెట్లు ఫ్లడ్ లైట్లు, క్రేన్లు, ఏర్పాటు చేశామని, నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో గజ ఈతగాళ్లను అందుబాటులో ఉన్నారని తెలిపారు. ఎక్కడా కూడా ఎలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవడంతో పాటు, జిల్లాలో ఏ ప్రాంతానికి వెళ్లినా ఐదు నుంచి, పది నిమిషాల వ్యవధిలో పెట్రో వాహనాలు, బ్లూకోట్స్, సంబంధిత పోలీసు అధికారులు అప్రమత్తమయ్యేలా, ఆన్లైన్ విధానంలో భద్రతను పర్యవేక్షిస్తున్నారన్నారు.



# బైక్ ని ఢీకొట్టిన కారు

**ఒకరు మృతి,మరొకరికి గాయాలు**

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** జాతీయ రహదారిపై చిన్నకాపర్తి గ్రామం వద్ద ద్విచక్ర వాహనం కారు ఢీకొనడంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామానికి చెందిన దేశపాక శ్రీశాంత్ చిట్యాల పట్టణానికి చెందిన శివ కార్తీక్ ద్విచక్ర వాహనంపై జాతీయ రహదారిపై పెద్ద కాపర్తి గ్రామ శివారు చెరువు వద్ద యూటర్న్ తీసుకుంటుండగా హైదరాబాద్ వైపు నుండి చిట్యాలకు వెళ్తున్న మహేంద్ర కంపెనీకి చెందిన నెంబరు గల టీజీ 24 5888 కారును చంద్రశేఖర్ అనే వ్యక్తి అజాగ్రత్తతో నిర్లక్ష్యంతో అతివేగంగా నడిపి ద్విచక్ర వాహనం ఢీకొట్టగా ద్విచక్ర వాహనం పైన శ్రీశాంత్,శివ కార్తీక్ తీవ్ర గాయాలు కావడంతో చికిత్స కొరకు ఆసుపత్రికి తరలించగా బుధవారం తెల్లవారుజామున శ్రీశాంత్(20) హైదరాబాదులోని నీలాద్రి హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మరణించారు. శివ కార్తీక్ కామినేని హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారు. మృతుని తల్లి దేశపాక ఉమ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేయడం జరుగుతుందని ఎస్సై మామిడి రవికుమార్ తెలిపారు.

## నూతన అధ్యక్షునికి శుభాకాంక్షలు తెలిపిన జనార్దన్ గౌడ్

**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 03:** బహుజన్ సమాజ్ పార్టీ నూతన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రహీం శేఖర్ ని బుధవారం నాడు నర్సాపూర్ నియోజకవర్గ బహుజన్ సమాజ్ పార్టీ అధ్యక్షులు తాల్ల జనార్దన్ గౌడ్ కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర పార్టీ కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. రాజకీయంగా ఉన్నత పదవులు అందుకోవాలని జనార్దన్ గౌడ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# గడ్డి మందు వికటించి..'పంట నాశనం'

గ్లైఫోసేట్ అనధికారికంగా తీవ్రంగా ప్రమాదం మైన రసాయనంగా గుర్తించినా, ఇప్పటికీ ఇది గ్రామీణ ప్రాంతాల్లో స్వేచ్ఛగా లభిస్తోంది. 2022 నవంబరులో కేంద్ర ప్రభుత్వం పాక్షిక నిషేధాన్ని ప్రకటించినా, అది కేవలం నామమాత్రమే. తెలుగు రాష్ట్రాలు.. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లలో అప్పట్లో 60 రోజుల తాత్కాలిక నిషేధం విధించినా మార్కెట్లలో బహిరంగంగా గ్లైఫోసేట్ లభిస్తోంది.

**ప్రమాదకరంలో..దేశ భవిష్యత్తు..**

శ్వాస బతికుండాలంటే, మట్టిలో జీవం కొనసాగాలంటే, భవిష్యత్ పంటల భద్రత కోసం గ్లైఫోసేట్ను శాశ్వతంగా ముగింపు పలకాలి. ఒక రైతు కాదు, మట్టి కాదు, ఒక తరం కాదు, దేశ భవిష్యత్తే ప్రమాదంలో ఉంది. దీన్ని మౌనంగా చూస్తే మనం కూడా జీవిత వ్యతిరేక శక్తుల సహకారులమే అవుతాం. ఇప్పటికైనా రాష్ట్రాల ప్రభుత్వాలు, కేంద్ర పాలకులు, శాస్త్రవేత్తలు కలిసి జీవరక్షణ యజ్ఞం ప్రారంభించాలి. జీవవైవిధ్యం కాపాడాలి. జీవవిధ్వంసక రసాయనాలను నిషేధించాలి. మహాదేవపూర్ మండలంలోని సూరారం గ్రామంలో యదేచ్ఛగా గ్లైకోసిఫ్ విక్రయాలు జరుగుతున్న మండల వ్యవసాయ శాఖ అధికారులు మాత్రం ఎలాంటి నియంత్రణ చర్యలు తీసుకోవడం లేదు దీంతో గ్లైకోస్ సేఫ్ విక్రయాలకు అడ్డు అదుపు లేకుండా పోయింది. కొందరు ఫెర్టిలైజర్ సిబ్బంది ప్రభుత్వం నిషేధం విధించిన గ్లైకోస్సేఫ్ మందును బిల్స్ లేకుండా అధిక ధరలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. గత జులై మాసంలో ఫెర్టిలైజర్ యాజమాన్యం విక్రయించిన మందు వికటించడంతో పంట పూర్తిగా నాశనమైనా ఉదంతం మర్చిపోకముందే తాజాగా మరో రైతుకు కాలపరిమితి చెందిన గ్లైకోసేఫ్ మందును (బిల్ లేకుండా..) విక్రయించడంతో పంట పూర్తిగా నాశనమైంది దీంతో ఆగ్రహించిన రైతు సదరు ఫెర్టిలైజర్ షాప్ ముందు తన ఆవేదన వ్యక్తం చేసే ప్రయత్నం చేశాడు కానీ ఫెర్టిలైజర్ యాజమాన్యం మాత్రం ఆ మందును



తాము విక్రయించలేదంటూ రైతుకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. కానీ వెనక్కి తగ్గని రైతు ఆ మందును మీ షాప్ లోనే కొన్నాను అంటూ మీ షాప్ సీసీ కెమెరాలు చెక్ చేయండి నిజమేంటో బయట అనగా ఫెర్టిలైజర్ యాజమాన్యం మాత్రం సీసీ కెమెరాల డేటా డిలీట్ అయింది అంటూ సమాధానం చెప్పడంతో పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. దీనిపై సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు సమగ్ర విచారణ జరిపి రైతుకు న్యాయం చేయాలని మరియూ ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా సదరు ఫెర్టిలైజర్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి

**జిల్లా సంయుక్త కార్యదర్శిగా సత్యనారాయణ**



**రంగారెడ్డి,సెప్టెంబర్ 03(క్రైమ్ మిర్రర్):** రంగారెడ్డి జిల్లా కమిటీ విస్తరణలో భాగంగా తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా అధ్యక్షులు బొమ్మరాజు కృష్ణ అధ్వర్యంలో బుధవారం రంగారెడ్డి జిల్లా సరూర్ నగర్ మండలం గ్రీన్ హిల్స్ కు చెందిన సోమరాజు నాగమణికి రంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలుగా సోమరాజు సత్యనారాయణకు రంగారెడ్డి జిల్లా సంయుక్త కార్యదర్శిగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ గోపి రజక, జిల్లా అధ్యక్షులు బొమ్మరాజు కృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు బాచిపురి వెంకటయ్య చేతుల మీదుగా వారికి నియామక పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా నూతన సభ్యులు మాట్లాడుతూ మాపై నమ్మకంతో అప్పజెప్పిన భాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తామని రాష్ట్ర కమిటీ జిల్లా కమిటీ ఆదేశానుసారం పనిచేస్తామని వారన్నారు. రాష్ట్ర జిల్లా కమిటీల తరపున నూతన సభ్యులకు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మన ఆలోచన సాధన సమితి రాష్ట్ర ప్రచార కార్యదర్శి పెద్దపూరె బ్రహ్మయ్య, సోషల్ మీడియా ఇంచార్జీ బంగారుగడ్డ దశరథ్, రచయిత మద్దురి మహేష్, రావిచెడు అధ్యక్షులు సోమరాజు రవి కుమార్, ఉపాధ్యక్షులు పాండు, దేవేందర్, కార్యవర్గ సభ్యులు రమేష్ తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సహకారంతో కొనసాగుతున్న ఎస్సీ(మాల) కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు



**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 03(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని జనగాం గ్రామంలో మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో నిధులు మంజూరు కావడంతో ఎస్సీ మాల కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను ఎస్సీ మాల కమ్యూనిటీ హాల్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో కొబ్బరి కాయలు కొట్టి ప్రధాన ముఖద్వారం ఏర్పాటు చేశారు.అనంతరం కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఎస్సీ మాల కమ్యూనిటీ హాల్ కు నిధులు మంజూరు చేయడంతో ఈరోజు పనులు ప్రారంభించడం జరిగింది. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేసినందుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియచేయడం జరిగింది.కమ్యూనిటీ హాల్ త్వరగా పూర్తిచేసి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హాజరై కమ్యూనిటీ హాల్ ను ప్రారంభిస్తారని తెలుపడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గడ్డం రవి,ఎస్సీ మాల కమ్యూనిటీ హాల్ అధ్యక్షులు మంచాల గాలయ్య,మాజీ ఎంపీటీసీ సభ్యులు బెల్లంకొండ శంకరయ్య,మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం యాదగిరి, సిపిఐ నాయకులు మంచాల జంగయ్య, మంచాల సైదులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం వెంకయ్య గడ్డం మల్లయ్య ఎర్ర లక్ష్మయ్య నేరడి నరసింహా తొలుపూరి యాదగిరి,మంచాల దశరథ,కానుగుల వెంకటయ్య,గడం వీరయ్య, మాజీ వార్డ్ సభ్యులు మంచాల ఏసు, యువజన కాంగ్రెస్ మండల నాయకులు నాతి లక్ష్మణ్ గౌడ్,బెల్లంకొండ మధు,నాయకులు మంచాల నర్సింహా,గిరి శంకరయ్య,గిరి లక్ష్మయ్య, మంచాల గోపాల్,మంచాల పరమేష్,మంచాల రఘుపతి పాల్గొన్నారు.

## నిరసనలు వ్యక్తం చేయాల్సింది కేంద్ర ప్రభుత్వం పైన రాష్ట్రంలో కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధి బిజెపి నాయకులకు కనబడట్లేదా...?



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ఇచ్చిన హామీలు అమలు చేయాలని, కేంద్రంలో అధికారంలోకి వచ్చి 12 సంవత్సరాలు అయినా ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కాంగ్రెస్ అధ్యక్షుడు కాయితి విజయ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. బుధవారం కల్వకుర్తిలో సమావేశం ఏర్పాటు చేసే ఆయన మాట్లాడారు. ప్రజలకు నిత్యం అవసరమయ్యే మౌలిక వసతులు ఏర్పాటు చేయలేక, కేవలం ఓట్ల సందర్భంగా హిందూ ముస్లింల సెంటిమెంటు రాజేస్తూ ఓట్లు అడుగుతారని విమర్శించారు. ప్రధాని మోడీ కిందిస్థాయి వర్గాలు అభివృద్ధి దిశలో వెళ్లే ఆలోచనలు ఎన్నడైనా చేశాడా.. విదేశీ బ్యాంకుల్లో ఉన్న నల్లధనాన్ని తీసుకువచ్చి దేశంలోని ప్రతి పేద వాడి అకౌంట్లో రూ.15 లక్షలు వేస్తానని మోసం చేసినట్లు తెలిపారు. అధికారంలోకి వచ్చి 12 సంవత్సరాలు దాటిన ఆ ఊసే ఎత్తడం లేదని దుయ్యబట్టారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి కేవలం 20 నెలలు మాత్రమే అయిందని, అప్పుడే ఏది ఇవ్వలేదు ఇచ్చిన గ్యారెంటీలు అమలు చేయలేదు అని కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేయడం సిగ్గుచేటు అని అన్నారు. బిజెపి నాయకులకు గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు కళ్ళకు కనిపించడం లేదా అని విజయ్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు. గతంలో 10 సంవత్సరాలలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వకున్నా మాట్లాడని బిజెపి నాయకులు, నాడు మౌనంగా ఎందుకు కూర్చున్నారని అన్నారు. నేడు కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి గ్యారెంటీని చేస్తుందని, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, భూమిలేని రైతులకు సంవత్సరానికి రూ. 12 వేలు, ఆరోగ్యశ్రీ, సన్న బియ్యం, మరెన్నో పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల లబ్ధి కొరకు నిరసనలు చేపట్టిన బిజెపి.. రైతులు ఎదుర్కొంటున్న యూరియా సమస్యను ఎందుకు పరిష్కరించడం లేదని ప్రజలకు బిజెపి నాయకులు సమాధానం చెప్పాలని అన్నారు. ఎన్ని అబద్ధాలు చెప్పినా ప్రజలు నమ్మే స్థితిలో లేరని, తన మనుగడ కోసమే బిజెపి చేస్తున్న నిరసనలు ప్రజలు పెద్దగా పట్టించుకోరని పేర్కొన్నారు. ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి తెలంగాణలో మరో పార్టీకి అవకాశం రాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని చెప్పారు. సమావేశంలో కల్వకుర్తి టౌన్ ప్రెసిడెంట్ చీమ్ముల శ్రీకాంత్ రెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, పుస్తకాల రాహుల్, గణేష్ పాల్గొన్నారు.





## చికిత్స కోసం ఉప్పల వెంకటేష్ ఆర్థిక సహాయం

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** తలకొండపల్లి గ్రామానికి చెందిన పెరుమాళ్ళ శివప్రసాద్ కల్వకుర్తి పట్టణ సమీపంలోని ఒక ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడని వారి కుటుంబ సభ్యుల ద్వారా తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం తన అనుచరుడు అజిలాపూర్ రమేష్ గౌడ్ ద్వారా రూ. 10వేలు ఆర్థికసాయం అందజేశారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించినట్లు తెలిపారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు

**ఇందిరమ్మ గ్రామ కమిటీ అధ్యక్షులు చందర్ నాయక్**

**పరిగి (క్రైమ్ మిర్రర్):** పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు అందుతాయని ఇందిరమ్మ గ్రామ కమిటీ అధ్యక్షులు చందర్ నాయక్ అన్నారు. బుధవారం పరిగి నియోజకవర్గం దోమ మండల పరిధిలోని గొట్ల చెల్క తాండ లో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి సంబంధించి ముగ్గులు వేసి ప్రొసీడింగ్ పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చందర్ నాయక్ మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు కేటాయించడం జరుగుతుందని అన్నారు రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఆనంద్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు రవి, సురేష్ పాల్గొన్నారు.



# నేడు జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమం

ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించనున్న మంత్రి జూపల్లి కృష్ణారావు



క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి: నాగర్ కర్నూల్ పట్టణ పరిధిలోని గగ్గలపల్లి తేజ కన్వెన్షన్ హాల్లో గురువారం మధ్యాహ్నం 1 గంటలకు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆమోదంతో ఎంపిక చేసిన వివిధ స్థాయిల ప్రభుత్వ, జిల్లా పరిషత్, మోడల్ స్కూల్, కేజీబీవీల పాఠశాలలకు చెందిన 60 మంది ఉత్తమ ఉపాధ్యాయులను రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యేలు డాక్టర్ రాజేష్ రెడ్డి, డాక్టర్ వంశీకృష్ణ, కసిరెడ్డి నారాయణరెడ్డి లు ఎంపికైన ఉత్తమ ఉపాధ్యాయులను శాలువా మెమెంటో లతో సన్మానం చేయనున్నట్లు డిఇఓ రమేష్ కుమార్ తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, మండల విద్యాధికారులు, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల అధిక సంఖ్యలో హాజరుకావాలని డీఈఓ కోరారు.

# బొజ్జ గణపయ్య ఆశీస్సులతో ప్రజలు సుఖ శాంతులతో వర్ధిల్లాలి..

మాడుగుల పవన్ శర్మ ఆధ్వర్యంలో మహా అన్నదాన ప్రసాద వితరణ... ఏకదంతా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పవన్ శర్మకు ఘన సన్మానం

క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి: మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో గల పెంటివాడలో ఏకదంతా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణపయ్యను ప్రతిష్ఠించారు ఏడు రోజులపాటు విశేష పూజలు అందుకున్న పెంటివాడ గణనాథుని వద్ద కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మాడుగుల పవన్ శర్మ ఆధ్వర్యంలో మహా అన్నదాన ప్రసాద వితరణ చేశారు ముందుగా పవన్ శర్మ ఉత్సవ కమిటీ సభ్యులు గణపతి వద్ద భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి, గణనాథుని ఆశీర్వచనం తీసు కున్నారు, అనంతరం సుమారు 300 మందికి అన్న ప్రసాద వితరణ చేశారు కార్యక్రమాన్ని ఉద్దేశించి. పవన్ శర్మ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తొమ్మిది రోజులపాటు విశిష్ట, ప్రత్యేక పూజలందుకొని వాడవాడలో కొలువుదీరే గణపయ్య ఆశీస్సులతో గ్రామ ప్రజలు, యువకులు సుఖశాంతులతో కలకాలం వర్ధిల్లాలని కోరారు, ఏకదంతా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పవన్ శర్మకు ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మేంగాని అశోక్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు లేతకరి రాజబాబు, సీనియర్ నాయకులు గందేసిరి సత్యనారాయణ, గందె సిరి మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసి తీరాలి

జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి



క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి: ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను కచ్చితంగా అమలు చేసి తీరాలని జాతీయ బిసి కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ తో బుధవారం కల్వకుర్తి పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద బిజెపి ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షుడు గన్నోజు బాబిదేవ్ అధ్యక్షతన ఒకరోజు నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆచారి దీక్షలు పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరు గ్యారెంటీల పేరుతో తెలంగాణ ప్రజలని వృద్ధులను, వితంతులను, వికలాంగులను, మహిళలను, నిలువునా మోసం చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పేదల ఉసురు తగులుతుందని తల్లోజు ఆచారి అన్నారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత 6 గ్యారంటీల హామీలతో గద్దెనెక్కి ఇవాళ తెలంగాణ ప్రజలను హరిగోశలు పెడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇచ్చిన ఆరు గ్యారెంటీలను, హామీలను గద్దె దిగక ముందే గద్దె మీద ఎక్కిన కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి మెడలు వంచి ఆరు గ్యారంటీలు అమలు పరిచేలా ఉద్యమిస్తానని, అందులో భాగంగానే మొదటి దశలో ర్యాలీలు నిర్వహించామని రెండవ దశలో ఈరోజు కల్వకుర్తి తాలూకాలోని 160 గ్రామపంచాయతీలు రెండు మున్సిపాలిటీలలో బిజెపి కార్యకర్తలతో నిరాహార దీక్ష కార్యక్రమం చేస్తున్నామని చెప్పారు. మూడవ దశలో రేవంత్ రెడ్డి సొంత గ్రామం కొండారెడ్డి పల్లిని ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు బోడ నరసింహ, జిల్లా కార్యదర్శి గుర్రాల రాంభూపాల్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ బృంగి వివేకానంద, సీనియర్ నాయకులు నీరుకంటి రాఘవేందర్ గౌడ్, నరెడ్ల శేఖర్ రెడ్డి, పాలకూర్ల రవిగౌడ్, గుండోజు గంగాధర్, సంపత అభిలాష్ రెడ్డి, ధన్నోజు నరేష్ చారి, పానుగంటి శివకుమార్, సంపత శేఖర్ రెడ్డి, కాళిదాసు రాగిపాణి పట్టణ ఉపాధ్యక్షులు ఎరుకలి అభిగౌడ్, కొల్లూరు శ్రీధర్, పట్టణ ప్రధాన కార్యదర్శులు నాప శివ, పెద్దారి పర్వతాలు, కార్యదర్శి కిరణ్ కుమార్ యాదవ్, పట్టణ కోశాధికారి లక్ష్మీనరసింహ, వాకిటి శ్రీకాంత్, తోడేటి అరవింద్ రెడ్డి, సాయి, మాకం శ్రీనివాసులు, శ్రీకాంత్,అఖిల్ చారి, మహేష్, పలువురు వృద్ధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్ని దానాల కంటే అన్నదానం గొప్పది

మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి



కోదాడ సెప్టెంబరు 03 ( క్రైమ్ మిర్రర్): కోదాడ: అన్ని దానాల కంటే అన్నదానం గొప్పదని కోదాడ మాజీ శాసనసభ్యులు వేనేపల్లి చందర్ రావు అన్నారు మున్సిపల్ పరిధిలోని స్థానిక 17వ వార్డు శ్రీనగర్ కాలనీ వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద వినాయక కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే చందర్ రావు, టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, డిసిసిబి మాజీ అధ్యక్షులు ముత్తవరపు పాండురంగారావు, న్యాయవాది,కొండల్ రెడ్డి, పాల్గొని మాజీ వార్డు కౌన్సిలర్ భత్తినేని హనుమంతరావు తో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాతల సహకారంతో పెద్ద ఎత్తున 10,000 మంది భక్తులకు మహాఅన్నదానం ఏర్పాటు చేయటం అభినందనీయమని దాతలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు వినాయక మండపాల వద్ద అన్నదానం చేయడం పుణ్య కార్యమని ఇలాంటి అన్నదాన కార్యక్రమాలలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అన్నదాన వితరణ స్వీకరించి భగవంతుని ప్రేమకు, కృపకు ప్రాప్తులు కావాలని తెలిపారు. అనంతరం ముఖ్య అతిథులను కమిటీ సభ్యులు సాలువలతో సన్మానించారు ఈ కార్యక్రమంలో 17వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ బత్తినేని హనుమంతరావు గణేష్ కమిటీ సభ్యులు సత్యనారాయణ రెడ్డి ,లక్ష్మయ్య, రఘుపతి, కొండల్ రెడ్డి ,వీరారెడ్డి ,భూపతిరెడ్డి, మల్లారెడ్డి, బత్తినేని హరిప్రసాద్, నాగేశ్వరరావు, జయప్రకాష్, బత్తినేని అఖిల్, సాయి, కేకేడి అజయ్, తదితరులు పాల్గొన్నారు

# రైతుల జీవితాల్లో వెలుగులు నింపిన ఉత్తమ్ దంపతులు

మొగలాయికోట మాజీ సర్పంచ్ లింగా రాఘవరెడ్డి

అనంతగిరి సెప్టెంబర్ 03 క్రైమ్ మిర్రర్: ఉన్నత ఆశయంతో నిర్మించతలపెట్టిన రాజీవ్ శాంతినగర్ ఎత్తిపోతల పథకంతో ఎంతోమంది రైతుల జీవితాల్లో వెలుగులు నింపినందుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిలకు రైతుల పక్షాన మొగలాయికోట మాజీ సర్పంచ్ లింగ రాఘవరెడ్డి ఓ ప్రకటన ద్వారా కృతజ్ఞతలు తెలిపారు.54 కోట్ల వ్యయంతో మంగళవారం రాజీవ్ శాంతినగర్ ఎత్తిపోతల పథకం శంకుస్థాపనతో అనంతగిరి మండల అన్నదాతల కలల సహకారం అవుతున్నందుకు హర్షం వ్యక్తం చేస్తు,సంబురాలు చేసుకుంటున్నారనీ అన్నారు.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సంకల్పం,కృషిని అన్ని వర్గాలు పొగుడుతున్నాయనీ,సంతోషంతో ఉత్తమ్ దంపతులకు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.రాజీవ్ శాంతి నగర్ లిఫ్ట్ ద్వారా అనంతగిరి మండలంలోని 7 గ్రామాలలో సుమారు 5000 ఎకరాలు,కోదాడ మండలంలోని 3 గ్రామాల పరిధిలో 1781 ఎకరాలు మొత్తం 5000 ఎకరాలు తీవ్రకరవు వచ్చిన పాలేరు వాగు నుండి తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు సాగులోకి తీసుకురావడం వెనక స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి కృషి ఎంతో ఉందని అన్నారు.రైతుల పక్షాన ఉత్తమ్ దంపతులు చేపట్టిన ఈ మహత్తర కార్యక్రమాలతో ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని కొనియాడారు.2009లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు నాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఉత్తంకుమార్ రెడ్డి ఉత్తమ్ పద్మావతి శాంతినగర్ లిఫ్ట్ ని ప్రారంభించారన్నారు.గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వంలో పద్మావతి లిఫ్ట్ ఇరిగేషన్ పనిచేయడం లేదనే నెపంతో నిర్వీర్యం చేసి రైతుల ఉసురు పోసుకుందన్నారు.రైతుల పక్షపాతి అపర భగీరథుడు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తిరిగి అధికారం వచ్చిన వెంటనే సాగునీటి కష్టాలు తీర్చి రైతులు సుభిక్షంగా ఉండాలన్న సంకల్పంతో రైతులు ఎన్నో ఏండ్లుగా పడుతున్న కష్టానికి రాజీవ్ శాంతినగర్ ఎత్తిపోతల పథకంతో ఫలితం దక్కుతుందన్నారు.

# బస్వాపురం ఉసిల్ల వాగుపైన హై లెవెల్ బ్రిడ్జిని నిర్మాణం చేయాలి

సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ డిమాండ్



**భువనగిరి, సెప్టెంబర్ 03(క్రైమ్ మిర్రర్):** భువనగిరి మండలం బస్వాపురం గ్రామంలోని ఉసిల్ల వాగు పైనుండి ప్రయాణికులు రాకపోకలు కొనసాగించడానికి " హై లెవెల్ బ్రిడ్జిని " నిర్మాణం చేపట్టాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. బుధవారం సిపిఎం బస్వాపురం గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఉసిల్ల వాగు పై హై లెవెల్ బ్రిడ్జిని నిర్మాణం చేయాలని కాల్వపైన ఉన్న చిన్న బ్రిడ్జి పైన నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహ్మ పాల్గొని మాట్లాడుతూ బస్వాపురం గ్రామంతో పాటు ముత్తిరెడ్డిగూడెం, దాతర్ పల్లి గంగసానిపల్లి, జంగంపల్లి రాళ్లజనగాం గ్రామాలకు సంబంధించిన వందలాదిమంది ప్రజలు, వెహికల్స్ నిత్యము జిల్లా కేంద్రమైన భువనగిరితో పాటు వివిధ ప్రాంతాలకు ఈ రోడ్డు వెంటా ప్రయాణం కొనసాగిస్తున్నారని తెలిపారు. బస్వాపురం ప్రభుత్వ పాఠశాలకు గ్రామ విద్యార్థులతోపాటు హుస్నాబాద్ పరిధిలోని ఇందిరమ్మ కాలనీ, ముంపు గ్రామమైన తిమ్మాపురానికి సంబంధించి అనేకమంది విద్యార్థులు కూడా ఆ రోడ్డులోని ఆవాగు దాటి స్కూలుకు వస్తారని తెలిపారు. వందలాది మంది విద్యార్థులు పై చదువుల కోసం, ఉపాధి కోసం అనేక మంది కార్మికులు, వృత్తిదారులు, పాల, కూరగాయల రైతులు నిత్యము భువనగిరి పట్టణానికి రాకపోకలు కొనసాగిస్తారని వీరందరూ కూడా చిన్నపాటి వర్షం పడిన, బస్వాపురం ప్రాజెక్టు నుండి ముత్తిరెడ్డిగూడెం, రాయగిరి చెరువులోకి కాల్వవ నుండి నీళ్లు వదిలిన ఆ వాగు వంతన దాటే పరిస్థితి ఉండదని అన్నారు. వర్షాలు వచ్చినప్పుడు చుట్టూ 15, 20 కిలోమీటర్లు తిరిగి ప్రయాణం కొనసాగించవలసిన పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వెలిబుచ్చారు. వాగు వచ్చినప్పుడు దానిని దాటుచుండగా అనేక మంది ప్రమాదాలకు గురవుతున్నారని, వాగు అవతల భాగంలో పంట పొలాలు ఉన్న రైతులు, పాడి రైతులు కూడ ఇబ్బందులు పడుతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఉసిల్ల వాగుపై హై లెవెల్ బ్రిడ్జిని నిర్మాణం చేయాలని తెలిపారు. హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ విషయం గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం మాటలతో కాలయాపన చేసిందని, ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వమన్న బాధ్యత తీసుకొని బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని లేకపోతే సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన కొనసాగిస్తామని నర్సింహ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మండల కార్యదర్శివర్గ సభ్యులు కొండ అశోక్, మండల కమిటీ సభ్యులు మద్యపురం బాల్ నరసింహ, శాఖ కార్యదర్శి మచ్చ భాస్కర్, నాయకులు నరాల చంద్రయ్య, యం.డి బాబు, చిక్కుల రాజు, నరాల కొమరయ్య, దుర్గపతి శ్రీను, చిక్క మహేష్, ఎలగల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ మైనింగ్ నిలిపివేయాలని జిల్లెల్ల గ్రామస్తుల వినతి

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** మండల పరిధిలోని జిలేళ్ళ గ్రామంలో అక్రమ మైనింగ్ నిలిపివేయాలని కల్వకుర్తి ఆర్డీఓ, ఎమ్మార్వో, జిలేళ్ళ పంచాయతీ సెక్రటరీ కి జిలేళ్ళ గ్రామ యువకులు బుధవారం వినతిపత్రం అందజేశారు. గత ఐదు సంవత్సరాలు నుండి చెన్నయ్య గుట్ట, జుగుట్ట పరిసర ప్రాంతంలో భారీ యంత్రాల సహాయంతో మరియు అక్రమ కరెంటు కనెక్షన్తో ఎలాంటి అనుమతులు లేకుండా గ్రామపంచాయతీ రెవెన్యూ అధికారులు మైనింగ్ అధికారుల నుండి అనుమతులు తీసుకోవాల్సింది పోయి అక్రమంగా మైనింగ్ చేస్తున్నారు. దీనివలన చుట్టుపక్కల పశువులు వ్యవసాయ పొలాలు రోడ్లు ధ్వంసం అవుతున్నాయని వారు పేర్కొన్నారు. వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకొని గుట్టల పరిరక్షణ తీసుకోవాల్సిందిగా అధికారుల కు వినతి పత్రం అందించారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో ముత్యాల నరేష్, కర్నాటి నరేష్, చిలుక రమేష్, కుమ్మరి సాయి, ఆంజనేయులు, నందు, చంటి, దేవేందర్, హరికృష్ణ, సాయి, తదితరులు ఉన్నారు.

# అన్నదానం పుణ్యకార్యం

**కోదాడ సెప్టెంబరు 03 ( క్రైమ్ మిర్రర్):** కోదాడ : వినాయక చతుర్దశి ఉత్సవాల చవితి పండుగ సందర్భంగా పట్టణంలోని స్థానిక 24 వార్డ్ విజయ గణపతి దేవాలయం బంగారపు దుకాణాల బజార్లో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దాత ఓరుగంటి బ్రహ్మం సహకారంతో మహా అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని కమిటీ సభ్యులతో కలిసి ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ అన్నదానం మహా పుణ్య కార్యమని మంటపం వద్ద అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేయటం అభినందనీయమని తెలిపారు అన్ని దానాల కంటే అన్నదానం గొప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో వినాయక ఉత్సవ కమిటీ అధ్యక్షులు చలపాటి రామారావు ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి కృష్ణయ్య, అంబటి శ్రీను, చలపాటి శివకృష్ణ ,కందరబోయిన చిన్న వెలాద్రి, ఉపేందర్ రాంబాబు ఓరుగంటి రాము నవీన్తదితరులు పాల్గొన్నారు అనంతరం దాతల ను సాలువతో సన్మానించారు






# ఏకదంతుడి సన్నిధిలో అన్నదానం

**తుర్కయంజాల్, సెప్టెంబర్ 3:** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి జనచైతన్య కాలనీలోని అయ్యప్ప ఆలయంలో నెలకొల్పిన గణనాథుడికి భక్తిశ్రద్ధలతో పూజలు కొనసాగుతున్నాయి. బుధవారం టీజీకాబ్ వైస్ చైర్మన్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య పార్వతీ పుత్రుడిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బీజేపీ సీనియర్ నాయకుడు పలుస శ్రవణ్ కుటుంబం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బచ్చిగళ్ల రమేష్, తూళ్ల నర్సింహగౌడ్, దొంతం చంద్రశేఖర్ రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, వెంకటయ్య గౌడ్, జగదీశ్ యాదవ్, దేశగోని సురేందర్, గౌని వినోద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## యువజన సమైక్య ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి

**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 03(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం లోని చౌరస్తా యువజన సమాఖ్య ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి, స్థానిక ఎస్సై జగన్ హాజరై ప్రత్యేక పూజలో పాల్గొని అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చౌరస్తా యువజన సమైక్య సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# యువత స్వయంకృషితో ఎదగాలి : మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** యువత సమాజంలో ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని స్వయంకృషితో ఎదగాలని రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మాజీ జెడ్పిటిసి, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. యువత ఒకరిపై ఆధారపడకుండా స్వయంకృషితో ఎదిగినప్పుడే దేశం అభివృద్ధిలో పయనిస్తుందని తెలిపారు. ఉన్నత విద్యను అభ్యసించి ఉద్యోగాలు రాలేదని నిరాశ చెందకుండా తమలో ఉన్న ప్రతిభను వెలికి తీసి స్వయంకృషితో ఎదగాలని అన్నారు. బుధవారం మండలంలోని కడ్తాల్ గ్రామంలో శారద చందర్ నూతనంగా ఏర్పాటు చేసిన ఇరానీ టీ స్టాల్ ను దశరథ్ నాయక్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఎవరి మీద ఆధారపడకుండా స్వయంకృషితో వ్యాపారం ప్రారంభించిన సందర్భంగా శారద



చందర్ దంపతులను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు భిక్య నాయక్ డైరెక్టర్ సేవ్య నాయక్ మాజీ సర్పంచ్ హరిచంద్ నాయకులు పాండు లక్ పతి రామచందర్ హరియా శ్రీను లక్ష్మణ్ కోటియా మహేష్ నరేష్ మల్లేష్ శంకర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నవరాత్రి ఉత్సవాలలో జిల్లా ఎస్పీ.

**ప్రత్యేక పూజలు నిర్వహించి శోభాయాత్ర ప్రారంభం.**

**నల్లగొండ (క్రైమ్ మిర్రర్):** గణేష్ నవరాత్రి ఉత్సవాలో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన, వినాయక విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ శోభ యాత్రను ప్రారంభించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా, ప్రతిరోజు ప్రత్యేక పూజలు నిర్వహించి, బుధవారం గణనాధుని నిమజ్జన శోభాయాత్రను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. జిల్లాలో గణేష్ శోభాయాత్ర శాంతియుతంగా, కులమతాలకు అతీతంగా సోదరభావంతో, ఘనంగా నిర్వహించు కావాల న్నారు. శోభయాత్రకు పోలీస్ శాఖ పటిష్ట భద్రతా ఏర్పాట్లను, ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా ప్రజలు, యువత పోలీస్ వారి సూచనలు సలహాలు పాటిస్తూ సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి రమేష్, యస్బి డీఎస్పీ మల్లారెడ్డి, నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి, ఏఓ శ్రీనివాసులు, సిఐలు రాఘవ రావు, రాము, రాజశేఖర్ రెడ్డి, మహా లక్ష్మయ్య, కరుణాకర్, ఆర్ఐలు సంతోష్, సూరప్ప నాయుడు, శ్రీను, నరసింహ, ఎస్ఐలు సైదులు, సైదా బాబు, రాజీవ్, సాయిరాం, డిపిఓ సిబ్బంది, ఉత్సవ కమిటీ సభ్యులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కామారెడ్డి వరద బాధితులకు సహస్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో హోమియోపతి నివారణ మందులు పంపిణీ

**కామారెడ్డి, సెప్టెంబర్ 03(క్రైమ్ మిర్రర్):** సహస్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవల కామారెడ్డిలో సంభవించినటువంటి వరద బాధితులకు ఎమ్మెల్యే కాటేపల్లి వెంకటరమణారెడ్డి సహకారంతో సహస్ర ఫౌండేషన్ చైర్మన్ హోమియోపతి డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చినుకాని శివప్రసాద్ వారు పట్టణ కేంద్రంలో వరదలు సంభవించినటువంటి ప్రాంతాలలో సందర్శించి వారికి వారి డాక్టర్ల బృందం తోటి కలిసి హోమియోపతి నివారణ మందులను పంపిణీ చేయడం జరిగినది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరద బాధితులకు సహస్ర ఫౌండేషన్ ఎల్లప్పుడు అండగా ఉంటుందని స్థానిక ఎమ్మెల్యే సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ప్రతి ఒక్కరూ నివారణ మందులు తీసుకొని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఎటువంటి సమస్య వచ్చిన ప్రజల వద్దకు సాగర ఫౌండేషన్ వస్తుందని ఈ సందర్భంగా వారు మాట్లాడడం జరిగినది ఈ కార్యక్రమంలో సహస్ర ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చినుకాని శివప్రసాద్ చీఫ్ అడ్వైజర్ డాక్టర్ మహేష్ ఆయుష్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హరీష్ కోఆర్డినేటర్ సీలివేరు సైదులు మణికంఠం పాల్గొన్నారు.



# శివన్న గూడెం ఎత్తిపోతల ద్వారా రాచకొండ గుట్టల్లో రిజర్వాయర్ ఏర్పాటు చెయ్యాలి







**నారాయణపురం మండల రైతాంగానికి సాగునీరు అందించాలి -నాగం వర్షిత్ రెడ్డి**

**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 03(క్రైమ్ మిర్రర్):** బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు సంస్థాన్ నారాయణపురం మండల శాఖ అధ్యక్షుడు సుర్వి రాజు గౌడ్ ఆధ్వర్యంలో సంస్థాన్ నారాయణపురం మండలం సస్థానిక సమస్యల మీద నిరసన ర్యాలీ,తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నల్లగొండ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ నారాయణపురం మండలం హైదరాబాద్ కు కూతవేటు దూరంలో ఉన్నా ఇటు కృష్ణానది అటు మూసీ నదికి మధ్యలో ఉన్న ఈ మండలంలోని గ్రామాలు ఎడారులను తలపిస్తున్నాయని ఇక్కడ రైతులు సాగునీరు లేక హైదరాబాద్ వలస వెళ్లి కూలీ పనులు చేసుకునే దౌర్భాగ్య పరిస్థితి ఇక్కడి రైతన్నలకు ఉన్నదని ఆ సమస్యను తీర్చడం కోసం నారాయణపురం మండలానికి శివన్న గూడెం ప్రాజెక్టు నుండి ఎత్తిపోతల ద్వారా రాచకొండ గుట్టల్లో రిజర్వాయర్ ను ఏర్పాటుచేసి అక్కడి నుండి గొలుసుకట్టు చెరువుల ద్వారా నారాయణపురం మండలంలోని వివిధ గ్రామాలకు సాగునీరును అందించడం ద్వారా రైతాంగానికి మేలు జరగడంతో పాటు ఈ ప్రాంత భూగర్భంలో ఉన్న ఫ్లోరైడ్ భూతాన్ని తరిమి కొట్టవచ్చునని ఆయన అన్నారు. అదేవిధంగా మండల కేంద్రం నుండి జనగాం గట్టుపల్ చండూరు వరకు గుడిమల్కాపురం నుండి సర్వేల్ గుజ్జ మునుగోడు వరకు ఉన్న రోడ్లను విస్తరించాలని వాటితో పాటుగా వివిధ గ్రామాలలోని లింకు రోడ్ల నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ఉమ్మడి నల్గొండ జిల్లాలో పేరుకు ఇద్దరు మంత్రులు ఉన్నా ఈ ప్రాంతాన్ని పట్టించుకోకపోవడం సిగ్గుచేటని మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి మరియు ఉత్తంకుమార్ రెడ్డిలను దుయ్యబట్టారు అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయాలని అందులో ప్రధానమైనటువంటి మహాలక్ష్మి పథకం ద్వారా 2500 ప్రతి మహిళకు ప్రతి నెల అందించాలని, 4000 రూపాయల పింఛన్లు వెంటనే అమలు చేయాలని, రైతు రుణమాఫీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని,కౌలు రైతులకు 15000 రూపాయలు వెంటనే అందించాలని, వ్యవసాయ కూలీలకు 12,000 రూపాయలను వెంటనే వారి ఖాతాల్లో జమ చేయాలని, కాలేజీకి వెళ్లే విద్యార్థులకు స్కూటీలు అందించాలని, కళ్యాణ లక్ష్మిలో భాగంగా లక్ష రూపాయలతో పాటుగా తులం బంగారం అందించాలని,చేనేత కార్మికుల లోన్లను మాఫీ చేయాలని,గీత కార్మికులకు టీఏఎస్ ఎక్సెల్ తో పాటు సేఫ్టీ కిట్లను అందించాలని, విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ను వెంటనే విడుదల చేయాలని,ఇలా చెప్పుకుంటూ పోతే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలను ఈ రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఈ హామీలన్నీ నెరవేర్చలేనియెడల ప్రజల పక్షాన భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ ఉద్యమిస్తూనే ఉంటుందని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ నారాయణపురం మండల తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు బచ్చనబోయిన దేవేందర్ యాదవ్,రాష్ట్ర ఓబిసి మోర్చా కార్యదర్శి జక్కలి రాజు యాదవ్,వంగరి రఘు,తంగేళ్ల సత్తయ్య,జక్కర్తి బిక్షం,నందగిరి జగత్ కుమార్,ఆత్కూరి రాములు,బండమీది కిరణ్, చిలువేరు వెంకటేష్,గొల్లూరి యాదగిరి సాగర్,సంపతి సుధాకర్ రెడ్డి కట్కూరి లక్ష్మీ వెంకటేష్ గౌడ్,ఎలిజాల శీను ,సుర్వి వెంకటేష్ గౌడ్ భూసా శ్రీను,నర్రి లక్ష్మీనరసింహ,కోడూరు బీరయ్య,సూరపల్లి సరిత జవహర్,జర్పుల వినోద్ కుమార్,ఉప్పాగుల గిరిబాబు గౌడ్,కొర్ర నరేందర్ నాయక్,ఆంబోతు హాతీరాం నాయక్,గూడూరు మంజునాథ్ రెడ్డి,సంగిశెట్టి లక్ష్మీనారాయణ,బద్దం యాదయ్య గౌడ్,వీరమళ్ళ జంగయ్య గౌడ్, సుర్వి లింగ స్వామి గౌడ్,గూడెల్లి బాలరాజు,శిఖలం మెట్ల వెంకటేష్ పార్టీ జిల్లా నాయకులు,మండల నాయకులు,భూత్ అధ్యక్ష,కార్యదర్శులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ప్రజల ఆరోగ్యపై ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ

**వైదేహినగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పోగుల రాంబాబు**

**ఎల్బీనగర్ సెప్టెంబర్ 3:** ప్రజల ఆరోగ్యంపై ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డికి ప్రత్యేక శ్రద్ధ ఉంటుందని, అందు తగ్గట్టుగా ప్రజల ఆరోగ్య సంరక్షణకై ప్రత్యేక నిధులు కేటాయించి ఓపెన్ జిమ్ లు చేయడం జరుగుతుందని వైదేహినగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పోగుల రాంబాబు పేర్కొన్నారు. బుధవారం ఆయన మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో మాట్లాడుతూ.. బి.ఎన్.రెడ్డి డివిజన్ పరిధిలోని వైదేహినగర్ నార్త్ కాలనీలోని రోడ్ నెంబర్ 12 పార్కులో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, తెలంగాణ ప్రభుత్వం జిహెచ్ఎంసి నిధులతో, జోనల్ కమిషనర్ ఓపెన్ జిమ్ పరికరాలు ఏర్పాటుకు కావాల్సిన నిధులను జూన్ 6 వ తేదీ 2025 సంవత్సరం మంజూరు చేయించడం జరిగిందన్నారు. దానిలో భాగంగా బుధవారం సంబంధిత కాంట్రాక్టర్ వైదేహినగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుల సమక్షంలో సూపర్వైజర్ విజయ్ కుమార్ ఓపెన్ జిమ్ ఏర్పాటు చేసే స్థలంలో పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. కాలనీలో ఏర్పాటు చేసే ఓపెన్ జిమ్ తో ప్రజల ఆరోగ్య సంరక్షణకు ఎంతో దోహదపడుతుందని, జిమ్ ఏర్పాటుకు నిధులు మంజూరు చేయించి, పనులు ప్రారంభించేటట్లు సహాయ సహకారాలు అందించిన, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికీ, తెలంగాణ ప్రభుత్వానికి, జోనల్ కమిషనర్ కి, జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగానికి, హార్టికల్చర్ విభాగానికి, కాంట్రాక్టర్ కి, కటికరెడ్డి అరవింద్ రెడ్డికి అసోసియేషన్ తరపున కాలనీ వాసుల తరపున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైదేహి నగర్ నార్త్ అసోసియేషన్ కార్యదర్శి రాజేందర్ రెడ్డి, అసోసియేషన్ సభ్యులు నాగరాజా, వేణుగోపాల్, చక్రధర్, వెంకటేష్ గౌడ్, ఈమని కృష్ణ, పిడివి ప్రసాద్, కోటేశ్వరయ్య, కాలనీవాసులు నాగేశ్వరరావు, శ్రీహరి వెంకట్రామిరెడ్డి, ప్రసాదు, రాజన్, పార్క్ వ్యూ అపార్ట్మెంట్ లోని కాలనీ సభ్యులు శంకు రాజేష్, సందీప్ సాహూ, శ్వేతా మెహర్ నాగ్, పరిమి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# నిర్జింత వాగులో క్షుద్ర పూజలు

**భయాందోళన గ్రామస్తులు**

**మద్దూర్ సెప్టెంబర్ :** నారాయణపేట జిల్లా ఉమ్మడి మద్దూర్ మండల పరిధిలోని క్షుద్ర పూజలు కలకలం రేపుతున్నాయి.నిడ్జింత గ్రామ శివారులో ఉన్న ఓ వాగులో గుర్తు తెలియని బాబాలు క్షుద్ర పూజలు నిర్వహించారు. ఈ క్షుద్ర పూజలు చూసిన కొందరు యువకులు మీడియాకు సమాచారం అందించారు. ఈ పూజలతో గ్రామస్తులు, చుట్టుపక్కల ప్రజలు భయాందోళన చెందుతున్నారు. విషయం తెలుసుకున్న విజ్ఞాన దర్శిని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అలీ బుధవారం రోజు ఘటన స్థలానికి చేరుకొని క్షుద్ర పూజలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ క్షుద్ర పూజలకు గ్రామస్తులు, యువకులు ఎవరు భయపడవద్దని సూచించారు.. కొంతమంది దొంగ బాబాలు తమ జేబులు నింపుకోవడానికి, అమాయక ప్రజల దగ్గర వేలకు వేలు వసూలు చేస్తూ, ఇలాంటి పూజలు నిర్వహించి, ప్రజలను మోసం చేస్తున్నారని గ్రామస్తులకు తెలిపారు. ఇలాంటి దొంగ బాబాల మాటలు విని ప్రజలు ఎవరు మోసపోవద్దని సూచించారు. గ్రామ ప్రజలకు భయం తొలగించడానికి క్షుద్ర పూజలు చేసిన నిమ్మకాయలతో రసం, శరభత్ చేసుకొని ఆయన తాగారు. ఏమైనా



చేతబడులు చేయాలనుకుంటే నాకు చేయండి అని సవాలు చేస్తూ ఈ అమాయక ప్రజలను మోసం చేయవద్దని దొంగ బాబాలకు ఆయన హెచ్చరించారు. ఇలాంటి దొంగ బాబాల మాటలు విని మోసపోవదని, ప్రజలు మూఢనమ్మకాలను ఎవరు నమ్మవద్దని గ్రామస్తులకు, యువకులకు తెలిపారు.. అలాగే రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మూఢనమ్మకాల చట్టాన్ని చేసి ఇలాంటి వాటిని అరికట్టాలని కోరారు.

# త్రిబుల్ ఆర్ బాధితులకు న్యాయం చేయాలి

**ఎమ్మార్వో ఆఫీస్ ముందు బాధితులు ధర్నా,వినతి అందజేత**

**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 03(క్రైమ్ మిర్రర్):** త్రిబుల్ ఆర్ రోడ్డు విస్తరణ బాధితులకు న్యాయం చేయాలని అఖిల పక్షం రైతు సంఘాల ఆధ్వర్యంలో బాధితులు యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఎమ్మార్వో కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెచ్ఎండిఏ విడుదల చేసిన ప్రకారం రోడ్డు విస్తరణలో రైతులు తమ జీవనాధారం కోల్పోతామని అన్నారు. పాత అలైన్మెంట్ ప్రకారం రోడ్డును నిర్మించాలని కోరారు.సర్వేనెంబర్ చూస్తే ఈ ప్రాంత ప్రజలు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వాపోయారు.త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ను మార్చాలని డిమాండ్ చేశారు లేనియెడల పెద్ద



ఎత్తున అఖిలపక్షం ఆధ్వర్యంలో ధర్నాలు రాస్తారోకోలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అఖిలపక్షం సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

# గణపతి నవరాత్రులు పిల్లలను, యువకులను సమైక్యపరిచే ఉత్సవం



**కెపిహెచ్బి ట్రాఫిక్ సిఐ వి జానయ్య ,**
**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఆర్. చలపతిరావు**

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 03 (క్రైమ్ మిర్రర్) :** గణపతి నవరాత్రులు పిల్లలను, యువకులను సమైక్యపరిచే ఉత్సవం అని కెపిహెచ్బి ట్రాఫిక్ సిఐ వి జానయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్ చలపతిరావు అన్నారు. శేర్లింగంపల్లి నియోజకవర్గం హైదర్ నగర్ డివిజన్ పరిధిలోగల వాటర్ వర్క్స్ కార్యాలయం ముందు హైదర్ నగర్ టాటా మ్యాజిక్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాధునికి బుధవారం పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ ప్రత్యేక పూజ కార్యక్రమానికి కెపిహెచ్బిసిఐ వి జానయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆర్ చలపతిరావు ముఖ్య అతిథులుగా హాజరై విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండప నిర్వాహకులు వారికి ఘనంగా శాలువాలతో సత్కరించారు. అనంతరం వారు ఏర్పాటు చేసిన అన్నదాన సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయుల ముఖ్య పండుగలలో వినాయక చవితి ఒకటని, తల్లి రక్షణకు ప్రాణమిచ్చి, మాతృ వాక్పరిపాలన కొడుకుగా నిలిచి, తల్లిదండ్రులే విశ్వరూపమని తెలియజేసిన ‘ వినాయకుడు ‘ పూజనీయుడు. వినాయకుని ఆశీస్సులుంటే ప్రతికార్యం విజయవంతం అవుతుందన్నారు. ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులు ఎల్లప్పుడూ అందరిపై ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మున్నూరు కాపు సంఘం జనరల్ సెక్రెటరీ ఆకుల బాలకృష్ణ, హైదర్ నగర్ టాటా మ్యాజిక్ యూనియన్ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, నర్సింగ్, సోమయ్య, యాకయ్య, మహిపాల్, ప్రశాంత్ రెడ్డి, వెంకటేష్, పుల్లయ్య, జానయ్య, నరేష్, జేగ్గు రాజు తదితరులు పాల్గొన్నారు.





# పెదిరి పహాడ్ ఆరోగ్య ఉప కేంద్రాన్ని తనిఖీ చేసిన డిఎంహెచ్వో

**మద్దూర్ సెప్టెంబర్ 3:** నారాయణపేట జిల్లా మద్దూర్ మండల పరిధిలోని పెదిరిపాడు, ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలను బుధవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి జయ చంద్రమోహన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం ఎలా నిర్వహిస్తున్నారని వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, మందులు అందు బాటులో పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఏఎన్ఎం లక్ష్మీరాజ్యం సిబ్బంది పాల్గొన్నారు.

# హెూమియోపతి హాస్పిటల్ లో వైద్యులను నియమించాలి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** నాదర్గుల్‌లోని ప్రభుత్వ హెూమియోపతి వైద్యశాలలో వైద్యులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించిన బడంగ్పేట్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రామకృష్ణారెడ్డి. బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాదర్గుల్ ప్రభుత్వ హెూమియో వైద్యశాల గత మూడు నెలలుగా వైద్యులే లేరని ప్రతిరోజూ ఈ హెూమియోపతి ఆసుపత్రిలో 100 మంది వరకు రోగులు ఈ ఆసుపత్రికి చేరుకుంటున్నా, వారికి చికిత్స అందించే హెూమియోపతి వైద్యులు అందుబాటులో లేరని, మందులు ఇవ్వాల్సిన మెడిసినిస్ట్ సిబ్బంది కూడా తరచూ గైర్హాజరు అవ్వడం వల్ల, ప్రభుత్వ వైద్యసేవల కోసం ఆశపడి వచ్చే ప్రజలు తిరిగి నిరాశతో వెళ్ళిపోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఖాళీగా ఉన్న వైద్యుల పదవులను తక్షణమే భర్తీ చేయాలని, అలాగే మెడిసినిస్ట్ సిబ్బంది క్రమబద్ధంగా హాజరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని రామకృష్ణారెడ్డి తెలిపారు.





# బాలాపూర్ గణనాథుని దర్శించుకున్న ఏఐసీసీ కోఆర్డినేటర్ బోయపల్లి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోగల బాలాపూర్ లో ప్రముఖ ప్రసిద్ధిగాంచిన బాలాపూర్ గణనాథుని, అల్మాస్గూడ గ్రామంలోని శ్రీ రామాంజనేయ భక్త భజన మండలి ఆధ్వర్యంలో కొలువుదీరిన గణనాథుడిని ఏఐసీసీ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి దంపతులు దర్శించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి, బాలాపూర్ గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కళ్లెం నిరంజన్ రెడ్డి, హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్నాల రాజేందర్ రెడ్డి, రామాంజనేయ భక్త భజన మండలి అధ్యక్షుడు రామిడి కృష్ణ రెడ్డి పాల్గొని వారిని కమిటీ సభ్యులతో కలిసి సత్కరించడం జరిగింది.




బాలాపూర్ గణనాథుని కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకుని పూజ కార్యక్రమాలు నిర్వహించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు కొలను శంకర్ రెడ్డి. గత సంవత్సరం బాలాపూర్ గణనాథుని లడ్డు వేలంపాటలో 30 లక్షలతో గణనాథుని లడ్డును కొలను శంకర్ రెడ్డి సొంతం చేసుకోవడం జరిగింది(బాలాపూర్ క్రైమ్ మిర్రర్)


# గణనాథుని సేవలో మీర్పేట్ పిఎస్ ఇన్స్పెక్టర్ శంకర్ కుమార్ నాయక్

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లెలగూడలో నవయుగ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని ఉత్సవాలలో భాగంగ ఏడవరోజు పూజా కార్యక్రమానికి విచ్చేసిన మీర్ పేట్ ఇన్స్పెక్టర్ శంకర్ నాయక్, భువనగిరి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మధుసూదన్ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన యూత్ అధ్యక్షుడు అర్కల కాశీనాథ్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మీర్పేట్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు యూత్ అసోసియేషన్ సభ్యులు అర్కల కామేష్ రెడ్డి, నాయకులు పోరెడ్డి భాస్కర్ రెడ్డి, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జిల్లెల దామోదర్ రెడ్డి, సప్పిడి జంగా రెడ్డి, యాదవ్ పాల్గొన్నారు.



# డిస్నీ ఛానల్ ఇండియా, ప్రసిద్ధ కార్టూన్ పాత్ర డోరేమోన్ పుట్టినరోజును, ఛానెల్ మరియు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లో ప్రత్యేకంగా వారం రోజుల వేడుకలను జరుపుకుంటుంది.

**హైదరాబాద్ సెప్టెంబర్ 03:** సెప్టెంబర్ 3న, భారతదేశంలోని డిస్నీ ఛానెల్ ఛానెల్ యొక్క అత్యంత ఆరాధించబడే పాత్రలలో ఒకటైన డోరేమోన్ పుట్టినరోజు జరగనున్నందున, అభిమానులు సెప్టెంబర్ 1 నుండి ప్రారంభమయ్యే వారం రోజుల ప్రత్యేక వేడుకలను ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రోగ్రామింగ్, ఇంటరాక్టివ్ డిజిటల్ కార్యకలాపాలు, మరియు అభిమాన-కేంద్రీకృత ప్రత్యేక కార్యక్రమాలు ప్రసారమవుతాయి, ఇవి ఈ పుట్టినరోజును నిజంగా మరపురానిదిగా చేస్తాయి. డోరేమోన్ డిస్నీ ఛానెల్‌లో అత్యుత్తమమైన ఆరోగ్యకరమైన కథలు మరియు సినిమాల ద్వారా లక్షలాది అభిమానులను అలరిస్తోంది. సమస్య పరిష్కార స్వభావం, అద్భుతమైన భవిష్యత్ గాడ్జెట్లు, మరియు నోబితాతో హృదయపూర్వక బంధం కారణంగా, డోరేమోన్ భారతీయ టెలివిజన్‌లో అత్యంత ప్రియమైన పాత్రలలో ఒకటిగా నిలిచింది. సెప్టెంబర్ 1 నుండి, అభిమానులు ప్రతి సాయంత్రం 6:30 నుండి రాత్రి 8:30 వరకు ప్రసారమయ్యే ప్రత్యేక చిత్రాలతో డోరేమోన్ డోరేమోన్ మాయాజాలంలో మునిగిపోతారు. వారమంతా, డిస్నీ ఛానెల్ డోరేమోన్ ప్రత్యేక లుక్ మరియు ఫీల్లో మారిపోతుంది, స్క్రీన్ ప్రతి క్షణాన్ని పెద్ద పండుగలో భాగంగా మార్చి చూపిస్తుంది. అభిమానులు డోరేమోన్‌కి తమ ఆశీస్సులు, సందేశాలు పంపి సర్‌ప్రైజ్ చేయడానికి అవకాశం కూడా ఉంటుంది, మరియు పండుగ సమయంలో ఛానెల్‌లో కానిపించే అవకాశాన్ని పొందవచ్చు. డోరేమాన్ యొక్క అత్యంత హృదయపూర్వక మరియు వినోదాత్మక క్షణాలను జరుపుకునే ఇన్ఫ్లుయెన్సర్ నేతృత్వంలోని యాక్టివేషన్లు మరియు ప్రత్యేకంగా రూపొందించిన వీడియో సంకలనాలతో డిస్నీ ఇండియా యొక్క సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లకు ఈ ఉత్సాహం విస్తరించింది. ఈ సంవత్సరం, వేడుకలు సంతోషకరమైన మరియు రుచికరమైన మలుపులతో తెర వెలుపల అడుగుపెడతాయి. ది టీల్ బేకింగ్ కంపెనీ సహకారంతోఆరోగ్యకరమైన, పిల్లల కోసం స్నేహపూర్వకమైన విందులకు ప్రియమైన బేకరీఅభిమానులు డోరేమోన్ ఇష్టమైన చిరుతిండి మరియు డోరా కేక్‌లను ఆస్వాదించగలరు, ఇవి అన్ని ఆరోగ్యకరమైన పదార్థాలతో తయారుచేయబడ్డాయి. అదృష్ట వంతులైన అభిమానులకు విశేష బహుమతులు అందించ బడతాయి, ఇవి వేడుకలకు తీయని మరియు స్మరణీయమైన స్పర్శను జోడిస్తాయి. ఆన్-ఎయిర్ స్పెషల్స్, డిజిటల్ ఎంగేజ్‌మెంట్ మరియు ఇన్‌ఫ్లుయెన్సర్‌ల సహకారాల అద్భుతమైన కలయికతో, డిస్నీ ఛానల్ యొక్క డోరేమాన్ పుట్టినరోజు వేడుక అన్ని వయస్సుల అభిమానులకు ఆనందం, వినోదం మరియు పుష్కలంగా నీలిరంగు మ్యాజిక్‌తో నిండిన వారాన్ని హామీ ఇస్తుంది.





### డిస్నీ ఛానల్ గురించి..

భారతదేశంలో డిస్నీ ఛానెల్ అనేది పిల్లల టెలివిజన్ నెట్‌వర్క్, ఇది 6%-%12 సంవత్సరాల వయస్సు గల పిల్లల వినోద అవసరాలను తీర్చే ప్రత్యేకమైన కథలు మరియు పాత్రలను అందిస్తుంది. ఈ ఛానెల్‌లో స్థానిక రుచితో అందించబడే స్వదేశీ యానిమేషన్ సిరీస్‌లు మరియు అంతర్జాతీయ ప్రదర్శనల ఆదర్శవంతమైన మిశ్రమం ప్రసారం అవుతుంది, ఇవి పిల్లల ఇష్టాలకు అనుగుణంగా ఉండగా, తల్లిదండ్రుల విశ్వాసానికి సరిపోతాయి. డిస్నీ ఛానెల్ మూడు భాషలలో ప్రేక్షకులకు అందుబాటులో ఉందని వెల్లడించారు.

# వడ్డెర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా వినాయకుడు నిమజ్జన సంబరాలు

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 03 (క్రైమ్ మిర్రర్) :** గణేష్ నవరాత్రుల్లో భాగంగా మారుతి వడ్డెర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా వినాయక నిమజ్జన సంబరాలు బుధవారం జరిగాయి. వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షులు చిన్న హనుమంతరావు ముందుగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి, అనంతరం వీరి ఆధ్వర్యంలో గణేశుని ఉత్సవాలు అంగరంగ వైభవంగా అట్టహాసంగా అన్నదాన కార్యక్రమం అలాగే వినాయకుడు నిమజ్జనం సంబరాలు ఘనంగా కొనసాగాయి. ప్రజలు, భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గణేశుడు ఆశీస్సులు అందరికీ ఉండాలని మనస్ఫూర్తిగా కమిటీ సభ్యులు, వాళ్ళ మనోభావాలను తెలియజేశారు. జై బోలో గణేష్ మహరాజ్ కి అంటూ నినాదాలు సంబరాలతో కార్యక్రమాన్ని హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంక్షేమ సంఘం సభ్యులు ఏం సిద్దయ్య, కుంచపు నాగేష్, మంజెల యాదగిరి, చిన్న ముద్దాంగుల యాదగిరి, కుంచపు భూషయ్య తదితరులు పాల్గొన్నారు.





# గణనాథులను దర్శించుకుని పూజ కార్యక్రమంలో పాల్గొన్న... బిఆర్ఎస్ కెవి రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 03 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం, మూసాపేట్ డివిజన్ పరిధిలోని ప్రగతి నగర్ నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా ముఖ్య అతిథిగా గణేష్ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు బిఆర్ఎస్ కెవి రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని గణనాథుని కోరారు. అలాగే తగు జాగ్రత్తలు తీసుకుంటూ నిమజ్జనం చేసుకోవాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పవన్ కుమార్, సన్నీ, సంతోష్, ప్రవీణ్, శ్రీనివాస్ చారి, అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, డివిజన్ వాసులు కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## అల్లాపూర్ లోని గణనాధున్ని సందర్శించిన ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 03 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం, అల్లాపూర్ డివిజన్ లో మస్తాన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాధుని బుధవారం ఎమ్మెల్సీ, తెలంగాణ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. వారితోపాటు గణేష్ కమిటీ సభ్యులు. కాంగ్రెస్ పార్టీ కెపిహెచ్బి డివిజన్ అధ్యక్షుడు తమ్మినేని ప్రవీణ్, కూకట్ పల్లి ఏఎంసి డైరెక్టర్ ఫణి, కొమ్ము బాబు, రామక్రిష్ణ రెడ్డి, శ్రీధర్ చారి, గిరి నాయుడు, దాసర్ల గణేష్, మహిళా నాయకురాళ్ళు రేష్మ, దార్ల వనజ, వాణీ, ప్రణతి, యమునా, దివ్య, భాగ్య, సరోజ, తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులే విశ్వమని తెలిపింది వినాయకుడు

- బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి



**బాలానగర్, సెప్టెంబర్ 03 (క్రైమ్ మిర్రర్) :** తల్లిదండ్రులు ఎక్కడ ఉంటే అక్కడే విశ్వమని నిరూపించింది వినాయకుడని బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి అన్నారు. బుధవారం కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని పలు వినాయక మండపాలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు.

### ఫతేనగర్ పరిధిలోని గణనాథులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్

**బాలానగర్, సెప్టెంబర్ 03 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం, మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని వినాయక నవరాత్రుల్లో భాగంగా ఫతేనగర్ డివిజన్ పరిధిలోని శోభన కాలనీ, ప్రభాకర్ రెడ్డి నగర్, జింకలవాడ, సమతా నగర్, హెచ్ పీ రోడ్డు, నాగార్జున కాలనీ, ఆల్విన్ సొసైటీలలో ఏర్పాటు చేసిన గణనాథుని మండపాన్ని బుధవారం స్థానిక కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# పాపిరెడ్డి నగర్ లంబోదరుడి మండపాల్లో ప్రత్యేక పూజలు

**ముఖ్య అతిథిగా పాల్గొన్న పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ**



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 03 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్ లోని రోడ్డు నంబర్ 6బి బ్లాక్,14బి బ్లాక్,15, 16 మధ్యన సెంటర్ రోడ్డులో,17బి బ్లాక్,17సి బ్లాక్,18బి బ్లాక్,20 సెంటర్ రోడ్డు, ఆస్బెస్టాస్ కాలనీ వద్ద స్థానికులు ఏర్పాటు చేసిన పలు వినాయక మండపాలలో పాపిరెడ్డి నగర్ కాంటెస్టడ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి తో కలిసి శేరిలింగంపల్లి శాసన సభ్యులు, పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు అరెకేపూడి గాంధీని, శ్రీధర్ రెడ్డినీ గణేష్ మండప నిర్వహకులు శాలువాలతో సన్మానించారు. అనంతరం నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్బంగా అరెకేపూడి గాంధీ, శ్రీధర్ రెడ్డి ఆ మహా గణపతి స్వామివారిని ప్రజలు అందరు ఆయురారోగ్యాలతో ఉండేలా చూడాలని కోరుకున్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు సంజీవరెడ్డి, చంద్ర కాంత రావు, ఇబ్రహీం, ఎల్లంనాయుడు, చితుమర్తి రాజు, సింగిరెడ్డి భూపాల్ రెడ్డి,దొడ్ల రాంరెడ్డి,మాయ రాజయ్య,బాలు యాదవ్,నరేష్, రమేష్ యాదవ్ ,చిట్టిరెడ్డి గోపాల్ రెడ్డి, సుధాకర్,ఎడ్ల సంపత్ రెడ్డి, ఈరెడ్డి దేవేందర్ రెడ్డి,మాయ బాలనర్సయ్య,వెంకట్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి,వావిళ్ళ బుగ్గయ్య, డాకురి అక్కిరెడ్డి,చర్ల సత్యనారాయణ రెడ్డి,కిరణ్, మల్లేశ్ యాదవ్,శరత్ రెడ్డి, సాయి, సంతోష్ గుప్త, రాజనర్సింహ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,బి వి కే శ్రీకాంత్, నరేష్, సంతోష్, కూర జగదీశ్వర్,వెంకట్ రెడ్డి, రంగారెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,మహిపాల్ రెడ్డి,రవి,దామోదర్ రెడ్డి, కిశోర్,విక్రమ్,జగన్ మోహన్ రెడ్డి,కృష్ణారెడ్డి, శ్రీనివాస్,టి వి పద్మ,లక్ష్మమ్మ యాదవ్,శోభకృష్ణా రెడ్డి, పద్మ,భూ లక్ష్మీ,ప్రభావతి నాయకులు, వినాయక మండపం నిర్వాహకులు పాల్గొన్నారు.

# యాంత్రిక జీవనానికి అలవాటుపడిన ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికతతోనే ప్రశాంతత పొందుతారు

- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 03 (క్రైమ్ మిర్రర్) :** వినాయక నవరాత్రులు పురస్కరించుకొని కూకట్ పల్లి, అల్లాపూర్ డివిజన్ లో పలు ఉత్సవ కమిటీలు, సంక్షేమ సంఘాలు వివిధ మండపాల్లో ప్రతిష్టించిన వినాయకుల మండపాలని సందర్శించి స్థానిక వాసులతో కలిసి గణపయ్యకు టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ గణేశుని చతుర్దతి ఉత్సవాలు ఐక్యతకు ప్రతీకలని, కులమతాలకు అతీతంగా ఈ ఉత్సవాలల్లో అందరూ పాల్గొనడం. యాంత్రిక జీవనానికి అలవాటుపడిన ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికతతోనే ప్రశాంతత పొందుతారని అన్నారు. గణేశుని దీవెనలతో అన్ని విఘ్నులు తొలిగి ప్రజలు సుఖసంతోషాలతో విరాజిల్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, అల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు మొయినుద్దీన్, మస్తాన్ రెడ్డి దేవరింటి, వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహ యాదవ్, పులిగోళ్ళ శ్రీనివాస్ యాదవ్, కూకట్ పల్లి డివిజన్ మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి, రాజు చారి, సత్యం, లక్ష్మీనారాయణ, యాదగిరి, అహ్మద్, బొల్లు శ్రీనివాస్, జగన్, పన్నాల రాజశేఖర్ రెడ్డి, కృష్ణ మూర్తి, అసోసియేషన్ సభ్యులు, స్థానిక నాయకులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకల సందర్భంగా బైక్ ర్యాలీ

- జనసేన నేత ముమ్మారెడ్డి ప్రేమ కుమార్

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 03 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గంలోని హౌసింగ్ బోర్డు కాలనీలోని టెంపుల్ బస్టాప్ వద్ద పవన్ కళ్యాణ్ అభిమానుల ఆధ్వర్యంలో జరిగిన జనసేన పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలకు జన సైనికులు, అభిమానులు బాణాసంచాలు కాలుస్తూ బైక్ ర్యాలీతో జనసేన పార్టీ కూకట్ పల్లి ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ను స్వాగతించారు. జన సైనికులు, వీర మహిళలు, అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రేమ కుమార్ ను శాలువ తో సత్కరించి వారి చేతులతో అన్నదానం కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గంలోని జనసేన నాయకులు, వీర మహిళలు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన-చిరుమర్తి లింగయ్య



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మున్సిపాలిటీలోని పదవ వార్డులో యువశక్తి యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి మండపంలో బుధవారం ఆ వార్డు బీఆర్ఎస్ పార్టీ నాయకుడు బొబ్బల శివశంకర్ రెడ్డి ఆధ్వర్యం లో నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పండగలు యువకుల మధ్య సోదర భావాన్ని నెలకొల్పుతాయన్నారు. సామరస్య వాతావరణంలో గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని యువకులంతా నిర్వహించుకోవాలని ఆయన సూచించారు. అనంతరం యువజన సంఘం ప్రతినిధులు భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య గౌడ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మెండె సైదులు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, బీఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు చిత్రగంటి ప్రవీణ్, యువశక్తి సంఘం ప్రెసిడెంట్ సిలివేరు పరమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ గుండ్లపల్లి వెంకన్న, నాయకులు బులుగూరి సైదులురి తదితరులు పాల్గొన్నారు.



# పీపల్ పహాడ్ కుమ్మరి సంఘం అధ్యక్షుడిగా సిలువేరు మల్లేష్

## చౌటుప్పల్ కుమ్మరి సంఘం కన్వీనర్ సిలివేరు శ్రీనివాస్

**చౌటుప్పల్, సెప్టెంబర్ 03, (క్రైమ్ మిర్రర్):** చౌటుప్పల్ మండలం, పీపల్ పహాడ్ గ్రామంలో నూతన కుమ్మరి సంఘం కమిటీని చౌటుప్పల్ మండలం కుమ్మరి సంఘం కన్వీనర్ సిలివేరు శ్రీనివాసులు, కో కన్వీనర్ తాండూరు వెంకటేష్, సిలివేరు నరేష్ ల ఆధ్వర్యంలో బుధవారం కుమ్మరి నూతన కమిటీని ఎన్నుకొన్నారు. నూతన అధ్యక్షుడిగా సిలివేరు మల్లేష్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మండల కుమ్మరి సంఘం కన్వీనర్ సిల్వర్ శ్రీనివాస్ తెలిపారు. ప్రధాన కార్యదర్శి గా సిలివేరు నరేష్, ఉపాధ్యక్షుడుగా సిలివేరు రమేష్, కోశాధికారిగా సిలివేరు మల్లేష్, కార్యదర్శి సిలివేరు నవిన్, సహాయ కార్యదర్శిగా సిలివేరు వంశీ, సలహా దారులుగా సిలివేరు రమేష్, గౌరవ అధ్యక్షులుగా సిలివేరు మల్లయ్య సిలివేరు జంగయ్య, సిలివేరు గోపాల్, సిలివేరు కృష్ణ, సిలివేరు యాదయ్య, కార్యవర్గ సభ్యులు దేవయ్య, రామయ్య, మహేష్, యాదయ్య, గోపాలు, గణేష్, సాయి, వెంకటేష్ లను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుల పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

# గణపతి మండపం వద్ద హోమం కార్యక్రమం





**చిట్యాల క్రైమ్ మిర్రర్:** ఈ రోజు ఉదయం 10 గంటలకు ఉరుమడ్ల గ్రామంలో ని శ్రీ రామ లింగేశ్వర స్వామి గుడి ఆవరణలో నెలకొల్పిన శ్రీ మహా గణపతి కి ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగ టీచర్ పల్లపు బుద్ధుడు ఆధ్వర్యంలో మహాగణపతి హోమం నిర్వహించడం జరిగింది. ఉరుమడ్ల గ్రామంలో జరిగిన మహాగణపతి హోమం గ్రామ ప్రజలకు భక్తులకు ఈ ప్రాంత వాసులకు అందరికీ మంచి జరగాలని సకాలంలో పంటలు పండాలని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఆనందంగా ఉండాలని కోరుకుంటూ ఈ యొక్క మహాగణపతి హోమం కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ప్రత్యేక ఆహ్వానితులు పల్లపు బుద్ధుడు తెలియజేశారు. ఆలయ ప్రధాన అర్చకులు నున్న కృష్ణ మోహనచార్యులు పూజలు నిర్వహించి మహా గణపతి హోమ కార్యక్రమమం లో పాల్గొని భక్తి శ్రద్ధలతో భగవంతుని యొక్క అనుగ్రహం మరియు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పల్లపు రామకృష్ణ, బోయ సైదులు, మహేష్, అనంతుల మల్లేష్, అవిశెట్టి మల్లేష్, మట్టిపల్లి పురుషోత్తం, వినోద్, ఉడుగు శంకర్, జన్నపల ramu, అనంతల శంకరయ్య, జనగాం స్వామి, పల్లపు శివ యువకులు, మహిళలు, యంగ్ వింగ్స్ యూత్ అసోసియేషన్ ఉరుమడ్ల తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ



**క్రైమ్ మిర్రర్,మంగపేట:** ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ పి.శబరీష్ (ఐపిఎస్) వార్షిక తనిఖీలలో భాగంగా బుధవారం మంగపేట పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పోలీస్ స్టేషన్ పరిసరాలను,పరిశుభ్రతను క్షుణ్ణంగా పరిశీలించారు. రిసెప్షన్ సెంటర్ పనితీరును పరిశీలించారు. రిసెప్షన్ సిబ్బంది ఫిర్యాదుదారులతో మర్యాదగా వ్యవహరించాలని, ఫిర్యాదు అందిన వెంటనే విచారణ అధికారిని నియమించి విచారణ అనంతరం ఆలస్యం చేయకుండా కేసు నమోదు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. 5ఎస్ విధానం అమలు చేస్తున్నారా లేదా అని అడిగి, స్టేషన్ మొత్తం కలియతిరిగి పరిశీలించారు. స్టేషన్ రికార్డులను పరిశీలించి, ప్రతి వర్టికల్ కు ఒక అధికారిని కేటాయించి ఎప్పటికప్పుడు రికార్డులు పెండింగ్ లేకుండా పని పూర్తి చేయాలని ఆదేశించారు. విచారణలో ఉన్న కేసులను పరిశీలించి ప్రతికేసులో ప్లాన్ ఆఫ్ యాక్షన్ కలిగి ఉండాలని సూచించారు. మిస్సింగ్ కేసుల చేదనకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కంప్యూటర్ సిబ్బంది పనితీరును పరిశీలించి ఎటువంటి పని పెండింగ్ పెట్టకుండా ఎప్పటికప్పుడు ఫైల్ లు ఆన్లైన్ అప్డేట్ చేస్తూ ఉండాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలపై ప్రజలలో అవగాహన తీసుకురావాలని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. అధికారులు, సిబ్బంది కూడా వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని, సీటు బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు.గంజాయి వంటి మాదక ద్రవ్యాల నిర్మూలనకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎవరయినా గంజాయికి, మాదక ద్రవ్యాలకు బానిస అయితే వారిని రిహాబిలిటేషన్ సెంటర్ కి తరలించి కౌన్సిలింగ్ చేయాలని తెలిపారు. సైబర్ మోసగాళ్ల బారిన పడి ప్రజలు మోసపోకుండా ప్రజలను అప్రమత్తం చేయాలని, సైబర్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. గేమింగ్, బెట్టింగ్ అప్లికేషన్ లు వాటి ద్వారా జరిగే మోసాలను ప్రజలకు వివరించాలన్నారు. వాటి బారిన పడి ప్రజలు మోసపోకుండా ఎప్పటికప్పుడు వారికి అవగాహనా కార్యక్రమాలు నిర్వహి%శీ%చాలి అని ఆదేశాలు జారీ చేశారు. యాక్సిడెంట్ తదితర కేసులలో స్వాధీన పరుచుకున్న వాహనాలను పరిశీలించి, అట్టి వాహనాలను వాహన యజమానులకు అందజేయాలని ఆదేశించారు.సిబ్బ%శీ%ది ప్రతీ ఒక్కరిని విడివిడిగా వారు నిర్వహించే విధులను గురించి అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది వ్యక్తిగత సమస్యలు అడిగి తెలుసుకొన్నారు. ఈ కార్యక్రమంలో ఏటూరు నాగారం ఏఎస్పి శివం ఉపాధ్యాయ ( ఐపీఎస్ ), ఏటూరు నాగారం సిఐ అనుముల శ్రీనివాస్, ఎస్పి ఇన్స్పెక్టర్ శంకర్, మంగపేట ఎస్సై టివిఆర్ సూరి, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లాలో అభివృద్ధి పనులకు స్థలసేకరణ వేగవంతం చేయండి



**ఖమ్మం(క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** కాజీపేట-విజయవాడ రైల్వే మూడవ లైన్ ప్రాజెక్ట్ చాలా ప్రాధాన్యత కలిగినదని ఈ లైన్ ఏర్పాటుతో రైళ్ల రాకపోకలు మరింత సులభతరం అవుతాయని భవిష్యత్ రైల్వే ట్రాఫిక్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని జిల్లా పరిపాలన యంత్రాంగం అన్ని విధాల సహకరించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వివిధ అభివృద్ధి పనుల పురోగతికి కావాలసిన స్థల సేకరణ పై కేంద్ర క్యాబినెట్ సెక్రటరీ మనోజ్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు తో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బుధవారం సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తన క్యాంపు కార్యాలయం నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో కాజీపేట %-% విజయవాడ రైల్వే మూడవ లైన్ ఏర్పాటుకు అవసరమైన భూ సేకరణ తుది దశలో ఉందని తెలిపారు. ఈ భూ సేకరణ పూర్తి కావడమే ప్రాజెక్ట్ వేగవంతానికి కీలకమతుందని అన్నారు. ఈ మూడవ లైన్ పూర్తి అయితే రైళ్ల రాకపోకలు వేగవంతం అవుతాయని ముఖ్యంగా హైదరాబాద్%-%విజయవాడ%-%విశాఖపట్నం%-%చెన్నై మార్గాల్లో ట్రాఫిక్ తగ్గిపోతుందని వివరించారు. రైళ్ల ఆలస్యం తగ్గిపోవడంతో ప్రయాణికులకు అలాగే పరిశ్రమలకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన గడువు నాటికి పనులు పూర్తి చేసి ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లాలని భూ సేకరణ ప్రక్రియలో ఎలాంటి ఆలస్యం జరగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశించారు.ఈ సమీక్ష లో రెవెన్యూ, సర్వే విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పల్లా కిరణ్, శివ సాయి గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదానం

**ఖమ్మం, సెప్టెంబర్ 03(క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** ఖమ్మం నగరంలోని సుగ్గల వారి తోట ఏరియాలో శ్రీ శివ సాయి గణేష్ ఉత్సవ కమిటీ వారిచే నిర్వహించబడుతున్న గణేష్ ఉత్సవాల్లో భాగంగా పల్లా కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.పల్లా కిరణ్ స్వయంగా పాల్గొని అన్న ప్రసాద వితరణను ప్రారంభించారు.ఈ సందర్భంగా పల్లా కిరణ్ మాట్లాడుతూ అన్నదానం చేయడం నాకు ఎంతగానో ఇష్టమైన విషయం. అన్నదాన కార్యక్రమంలో పెద్దఎత్తున పాల్గొని అన్నప్రసాదాలు స్వీకరించడం నాకు ఎంతగానో సంతోషాన్ని కలిగించిందన్నారు.ఈ అన్నదాన కార్యక్రమంలో సుమారు 1000 మంది భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శివ సాయి గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ముఖ్యులు తదితరులు ఉన్నారు.

